కథ

# యాగం

- ఎలికట్టె శంకర్‌రావు



'కాల్ల సోముల్ను పిల్సకరా పోరా' అని మనిసిని తోలిండు రాజారావు సందుక పెట్టెల కాయితాలు సూసుకుంట. పోయిన మనిషి 'ఆడు లేదు ముసల్దానికి శెప్పొచ్చిన'అని తిరిగొచ్చి చెప్పిండు.

అయ్యాల సాంతం సోములు రాలే.

తెల్లారి మల్లా 'ఆ కాల్లోన్ని పట్టకరా పోరా' ! నా కొడుకు నిన్ననంగా చెప్పితే యింతవరకు రాలే! అని రొండో మనిసిని పంపిండు. ఆ మనిసీ వొచ్చి 'ముసలి నా కొడుకు మూలుక్కుంట పండుకుండు. లేపి చెప్పితే వొస్తున్నపా అన్నడు' అని చెప్పిండు.

రాజారావు నిప్పుతొక్కిన కోతోలిగ ఎగిరిండు. పున్నంనాడు జీతం సాలిచ్చుకున్న లంజకొడుకు లెక్క సూసుకుందాం రారా అంటె అవాఁస వొచ్చినా దొరుక్తలేడు అని పండ్లు పటపటా కొరికిండు.

అయ్యాల సాంతం పొరసుట్ట కాల్సిండు గని కాల్ల సోములు రాలే.

మల్ల తెల్లారి మొద్దోన్ని పిలిసి 'కాల్ల లంజ కొడుకును జుట్టుపట్టి గుంజక రారా' అని గెదిమిండు. ఇప్పుడు గనక రాకుంటె....నా కొడుకును... అని కసి కొద్దిగా తిట్టిండు.

మొద్దోడు గోడకు కొట్టిన శెండోలిగ తిరిగొచ్చి 'ఆడు గుడిసెముందల కూసోని సుట్టతా గుతుండు. సంకటి తిని వొస్తపారాదా అని యెడఁవ శెయ్యితో యెల్లగొట్టిండు' అని చెప్పిండు.

రాజారావుకు వొల్లుసుర్రున మండిపోయింది. 'అందునా జీతగాని నా కొడుకు యింత కండకావరమా? అని అంతేందో సూస్త' అని చేతుల బుక్కుపట్టుకొని కాల్ల చెప్పులేసు కుండు.

పెద్ద పెద్ద అంగలేసుకుంట 'ఎవనికి పుట్టిన గాడ్డి కొడుకు ఈడు? ఇరవై దినాల సంది నాటకాలాడుతుండు' అనుకుంట బజార్లంగ పోతుండు.

నడుసుకుంట నడుసుకుంట వొచ్చి ఆగి, ఈ రబ్బాడీ జేబుల నుంచి బీడీ తీసి యెలిగించిన వొడ్ల సత్తయ్య పండ్ల సందున పెట్టుకుని మొకం చిట్లించుకుంట దమ్ముగుంజుతుండు. 'రావోయి నువ్వు పెద్ద మనిషివిగదా! కాల్లోని సంగతేందో సూద్దాం' అని పిలిసిండు రాజారావు.

వొడ్ల సత్తయ్య పై మొకాన తల్కాయపెట్టి పొగ వొదులుకుంట 'పా' అని యెంట నడిసిండు.

అప్పల్లింగమ్మ యిల్లు, పందులోనిల్లు దాటి బడి కాడికొచ్చిండు. ఆడ కమ్మరికొలివి కాదున్న మనుసుల్ని సూసి సింగులు సై జేసుకుంట చెయ్యి వూపిందు రమ్మన్నట్లుగా.

ఓయిద్దరు లేసి 'ఏందయ్యా' అంటే 'కాల్ల ముసలోడు-లంజ కొడుకు నకరాలు జేస్తుందు' అని కదిలిందు. పెద్ద మన్సులు సూద్దాం అనుకొని యెన్కంగ పడ్డరు.

నాలుగడుగులేసి తూర్పు గూడెం రోలుకాడినుంచి కుడి రోకు ఎడమ రోకని నాలుగు మలుపులు తిరిగి వో గుడిసె ముందు ఆగింద్రు.

రాజారావు తూర్పుగూడెం రాక కొన్ని సమచ్చురాలాయె. ఆ మాటకొస్తే పెద్దారోల్లు తూర్పుగూడెం పోవటమంటె అవాంసకో పున్నానికో. అన్నీ గుడిసెలే. రొండొందల దాంక. సరిగ్గ కాల్లు సాపుకొని పండుకోటానికి కూడా ఆయితి కాదు. కొన్ని మట్టి గోడలు – కొన్ని ఎరకల తడకలకు ఎర్రమన్ను పూసున్న గోడలు. గుడ్సెలకు పోవాలంటె బలంతమ్మ యేనె మీదున్న గయ్యిలకు పోయినట్లు బుజాలు, నడుములు వొంచి పోవాలె. నడింట్ల నిలబడ్డా తలకు తాటాకులు తగుల్తయ్.

అట్లాంటి వో గుడిసె ముందాగి 'వోరారి కాల్లోడ బల్సినాదిర లంజకొడకా బయిటికి రా' అని కేక లేసిందు రాజారావు. గుడిసెల మనుసుల అలికిడి వినిపించింది. కాల్ల సోములు దగ్గుకుంట మూల్గుకుంట బయిటికొచ్చిందు.

రాజారావుకు మండిపోయి 'ఏందిరా లంజాకొడక జీతం సాలిచ్చినవ్. మల్ల జీతం కుదిరిచ్చుకోరా ఏదో శాతగాని ముండాకొడుకువు, గొడ్లనన్న తిప్పు కొద్దువు అంటె – ఆయింత సస్తందుకు కూసున్నట్లు జేస్తవ్ ! పోని నీ శిన్నకొడుకును జీతముంచరా అంటె నీల్లునముల్తవ్? నీ అయ్య కద్తడా బాకి? కక్కు కొడక తూటు పైసలేకుంట' అని చేతుల బుక్కులకమ్మలు తిప్పిందు.

కాల్ల సోములు పానంలేని గొంతుతో 'శాతగాకుంట అయ్యిందయా! ఎటూ దిక్కుతోస్తలేదు. పొద్దాకంతల బల్లెనుంచి నా శిన్నకొడుకొస్తదు. ఆంతోటి వో మాట మాట్లాడి రేపు నలుగుట్ల ఏదో మాట్లాడుకుంట' అని కల్లు కల్లున దగ్గిందు.

**నిశ్శిం ఎజికిల్**

'ఏ టైమ్ టు చేంజ్' 1952లో లండన్‌లో ప్రచురించిన ఈ కవితా సంపుటే ఎజికిల్ మొదటి పుస్తకం. ముంబై విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా ఉన్న ఈయన కవిత్వంలో మంచివిద్య, వ్యక్తిత్వం, అప్పటి భారతీయ సమాజ తీరు తెన్నులు, ఆధునిక నగర జీవితం, ఆధ్యాత్మికవిలువలువంటివి ప్రధానాంశాలుగా ఉంటాయి. భావ వ్యక్తీకరణలో నిశ్శిం ఎజికిల్ అగ్రగణ్యుడు.

రాజారావు సమ్మతించక 'మూడు దినాల సంది మన్సుల్ని తోలిస్తుంటే మస్తారా? మాటొర్స కైనా వొచ్చి గిది సంగతయ్యా – గిట్లనుకుంటున్న అని చెపుతలేవు' అని దులిపిందు.

ఆగరాదురి మరి. 'రేపోక్క దినమేగా?' వొల్ల సత్తయ్య బీడి ముక్క యిసిరేసుకుంట అన్నదు. యెమ్మటున్న పెద్దమన్సులు కూడా 'ఆగురి మరి రేపు మాట్లాడ్త అంటుందుగా' అనే సరికి రాజారావు శిందులు తొక్కుకుంట బుసలు కొట్టుకుంట జపజపా యెల్లిపోయిందు.

సోములు గుడ్సె ముందలున్న పందిరి నీడకు కూసొని సుట్ట ముట్టిచ్చిందు.

ఏందీ తనబతుకు?

గాందీగోరు సోతంత్రం తీసుకొచ్చి-ఇంగ మీ సావు మీరు సావర్రా అని యెల్లి పోయినప్పుడు తను పుట్టిండట. ఇప్పటికి ఎన్నేండ్లు? తెల్వదు కాని తన కాల్లుశేతులు మెత్తబడ్డయ్. అంత కాలమైంది తనుబుట్టి.

తొమ్మిదేండ్లో పదేండ్లో వొయిసు – గోశిబెట్టి – అయ్య ఏలుపట్టుకొని తీస్కపోయి దొర పసుల కాడ జీతం కుదిరిచ్చిందు.– అయ్యాల ఆ దొర గాసం ఎన్ని కుండలు కొలిసిండో! ఆ దొరకు తెల్వాలె అయ్యకు తెల్వాలె.

అది మొదలు – పసుల కాసుకుంట కాసుకుంటనే మంగలి లచ్చుకు కత్తి కట్టడిచ్చిందు. ఆ యేడే దొర అరక జీతగాని కింద జీతం కుదిరిచ్చుకుందు. కోంద్ర ముక్కుసూటిగ యేసుదు నేర్సుకునే సరికి జీతం ఉంచుకున్న దొరా పోయిందు. జీతం వుంచిన అయ్యా పోయిందు.

ఆ తర్వాత దొర కొడుకు – లంజకొడుకులు యేండ్లబట్టి ఒక్కసోట్నే వుంటే నకరాలు జేస్తరు –

అని పాతజీతగాండ్లందర్నీ యెల్లగొట్టి కొత్తోల్లను కుదిరిచ్చుకుండు. అప్పుడు తన బతుకు మీద తేలిన అప్పు ముద్దజేసి యిదిరా అని కాయితం చేతులు పెట్టిండు.

అప్పుడు ఆ ముక్కను ఇంకో ఆసామిని సూయించి - జీతముండి - అప్పు శెల్లగట్టిండు దొర కొడుక్కు.

ఆడ నాలుగేండ్లు చేసినంక ఇందిరమ్మ గరీబీ అటావో అంటే - ఆ యేడు తను లెక్కసూసుకొని యింకో ఆసామి కాడ కుదిరిండు.

ఎంతమంది ఆసాములైనా అదే జీతం - అదే శాకిరి. సుక్కబొడవంగ పోయి మోటగట్టాలె. నిలబడి సంకటి తిని అరకగట్టాలె.

ఈ శేతులతో ఎన్ని ఎకరాలు దున్నిండో? ఎన్ని జతలఎడ్లు అలసిపోయినయో? ఎన్నిపుట్లు పండించిండో? ఎన్ని గాదెలు నిండినయో? కాని తనకు మాత్తరం యేదాది కోపాలి జీతం - అదే సంకటి అదే కారం.

కుంటికుక్క పందిరి గుంజకు రాసుకుంటుంటే పైన పాతకమ్మల నుంచి దుమ్మురాలింది.

కాల్ల సోములు నీ యక్క అని కుక్క మీదికి కఱ్ర లేపి పందిరి దిక్కు, గుడిసె దిక్కుచూసుకుండు.

అదే గుడిసె!

అయ్యబోయినంక అన్నల్ద మ్ములు ఎవని గుడిసె ఆల్లు యేసుకుంండ్రు. ఈ గుడ్సెను ఎన్నిసార్లు కప్పిండో! ఇరవైసార్లా? ముప్పైసార్లా? తెలవదు. తెలిసిందల్లా కుర్సి నప్పుడల్లా కప్పటమె.

వోట్లొచ్చినవుడల్లా దొరలు చెపుతనేవుండ్రు. దాతలు చెవు తనేవుండ్రు ఈ దెబ్బతో మీ బతుకులు మారిపోతయ్‌రా అని తను కూడా నమ్మిండు. బతు కులు మారలేగని కమ్మలకప్పు యాడాదికో, రొండేండ్లకో మారుతుంది. పెద్దాల్లె సౌడు మిద్దెలు పోయి డాబాలయి నయ్! మరి తూర్పుగూడేన గుడ్సెలెందుకు పెరిగినయ్? తనకెప్పటికీ అర్థంకాదు.

తూర్పుగూడెపోల్లకంటె -పెద్దాల్లె పనిమంతులుంండ్రా? ఆ ఆసాములందరికి జీతాలుండేది మోటలు కొట్టేది.... అరకలు దున్నేది తూర్పు గూడెపోల్లే. మరెందుకు పెద్దారు కొత్త పెండ్లికొడు కోలిగ దగాదగా మెరిసిపోతుంది? తూర్పుగూడెం కుస్టురోగోలిగ కూలబడ్డది?

'ఏందయ్యా శిన్నబోయికూసున్నవ్?' శిన్నకొడుకు బడినుంచి వొచ్చుకుంట తండ్రిని చూసి అడిగిండు. సోములు కొడుకు దిక్కు సూస్కుండు. పొద్దుదిక్కు సూసిండు. అప్పుడే సొంతం వొంగింది.

గుడ్సెకట్టుకున్నంక గంగిని మనువాడిండు. కాలమో కర్మో యాడాదికో బిడ్డపుట్టడం-సావటం- ఊకున్నట్లు లేదు- పిల్ల బతికినట్లు గాదు. చివరాకరికి పుట్టిన కొడుకును పెంటగడ్డలేస్తే బతుకుతడంటే యేసిండు. ఆడు బతికి బట్టకట్టిండు. ఆడు పెద్ద కొడుకు పెంటడు.

ఆన్ని పియ్యితిని పిడకతిని సాది పెంచితె రెక్కలు నమ్ముకుని మేస్త్రీ పనికని ఊల్లుతిరుగుతుండు. తర్వాత పిల్లగాన్ని ఎంగిలి యిస్తార్ల యేస్తే బతికిండు ఆడు.. ఈడు శిన్నకొడుకు ఇస్తారి. ఈని మీదనే ఆస.

నాలుగచ్చరాలు నేర్సుకొని -గడగడాసదూతుంటే యిని తుర్తిగ సావాలని కోరిక. అది కూడా ఆల్లన్న పెంటిగాడు రెక్కలు ముక్కలు చేసుకొని పంపిస్తే ఈడు బడికి పోతుండు. ఇపుడు ఈని గొంతు మీదికి కత్తొస్తుంది. సదువుసట్టుబండలు కావొస్తుంది. బతుకు బుగ్గి కాబోతుంది.

'అయా ఏందే అట్ల గూదు బెట్టుకొని కూసున్నవ్?' ఇస్తారి పుస్తకాల సంచి గుడ్సెలేసి అయ్య పక్కన కూసుండు.

ఇస్తారి యిప్పుడు పదిల బడ్డడు. ఇపుడిపుడే మూతిమీద పల్లమీసకట్టు మొలుస్తుంది.

**కమలాదాస్**

మళయాళ సాహిత్య వారసత్వాన్ని పొందిన ఈమె 'మనిషి అంతర్ముఖ జీవితాన్ని' ఆవిష్కరించటంలో సిద్ధహస్తురాలు. సిల్వియా ప్లాత్, అన్నె సెక్స్‌టాన్, జూడిత్ రైట్ తో పోల్చబడే ఈమె కలం "ఐడెంటిటి క్రైసిస్"ని వ్యక్త పరుస్తూ ఉంటుంది. నిత్యజీవితంలో జరిగే అనేక సంఘర్షణల నేపథ్యంలో నుంచి పడే వేదన,బాధ,ఆర్తి ఈమె కవితా వస్తువులు. ఆధునిక భారతాంగ్ల సాహిత్యంలో ఈమె ఎందరికో అభిమానపాత్రురాలు.

సోములు కొడుకు కల్ల చూసి 'జీతం వుంచుకున్న ఆసామి తలమీద గుండోలిగొచ్చిపడ్డద్రా పిలగా! లెక్కచూసుకొని పత్రం తీస్కపో అని ' వొంట్లె వూపిరి లేనట్లుగా చెప్పిండు.

ఇస్తారి అంబేద సూపులు సూస్తుంటే 'ఆసామికాడ అప్పుంది- నేనో నువ్వో జీత ముండాలె అంటుండు' అన్నడు సోములు.

'అయ్యా మనకు అప్పెందుకుంటదే?' ఇస్తారి జీరగొంతుతో అడిగిండు.

**పి. లాల్**

తక్కువ భాషతో ఎక్కువ భావాన్ని వ్యక్తపరిచే రచనలకు సిద్ధహస్తుడైన పి. లాల్ 'సెయింట్ జేవియర్ కళాశాల' కలకత్తాలో ఆంగ్ల భాషాధ్యాపకులు. కేవలం కవిగానే కాక సాహిత్య వ్యాస కర్తగా, సాహిత్య విలేఖరిగా ప్రసిద్ధి పొందిన వ్యక్తి. కవిత్వ దర్శనంలోనే దానిలోని అంశం 'చిత్రం'గా ఆవిష్కృత మయ్యే కలం ఇతని సొంతం. "కలకత్తా, ఎ లాంగ్ పోయమ్" ఇతనికి పేరుతెచ్చిన సంపుటి.

నా బతుకు సొంతం జీతాలే గదా కొడకా! వో అయ్య దగ్గర జీతమున్నానా? ఆయిన యింతజీతం ఇంత అప్పు యిస్తే జీతంతిని అప్పుతీస్కపోయి అంతకు ముందు జీతముంచుకున్న ఆసామికి కద్తుంటిని.

'అసలు ముందు అప్పెక్కడ్దయ్యా?' ఇస్తారి ఏదో తెల్సుకోవాలని అడిగిండు.

నేను పుట్టకముందే నా తలమీద అప్పు పుట్టింది రా అయ్యా! నేను గోశిపెట్టే నాటికి జీతం తయారైంది. అంతకంటే నాకు తెల్వదు. నాకు తెల్సిందేందంటే మనం ఆసామికి అప్పియ్యాలె? సోములు అటిటు తిప్పి అప్పుకాడనే ఆగిపోయిండు.

ముచ్చట బండిగిల్ల తిరిగినట్లుగా తిరిగి అప్పు కాడ ఆగే సరికి ఇస్తారి అర్థంకాక దిక్కులు జూసిండు. కాల్లసోములు కొడుకు ప్రశ్నకు సమాధానం కోసం వొంగిపోతున్న పొద్దు దిక్కు చూసిండు.

శిన్నకొడుకు మాటకు జెవాబేది? అప్పెట్ల అయ్యింది అయ్యా అంటే? యాడుంది జవాబు? ఎన్ని సార్లు గరీబీ అటావో అన్నా-బతుకు మారలే.

ఎన్ని భూములు పంపకాలయినా-తనదాక రాలే.

ఎన్ని పక్కాయిండ్లు కట్టినా -తనకు దక్కలే.

ఎన్ని తుపాకులు పేలినా -కడుపునిండలే.

ఎన్ని సార్లు ఏలుమీద సుక్కే పిచ్చుకున్నా గీత మారలే. ఇయ్యన్ని ఎట్ల అయితున్నయో అప్పుకూడ అట్లనే అయ్యింది.

ఎక్కడెక్కడో గొట్టెరాజ్జాల నుంచి-కమ్మోల్లు, నల్లగొండ అవుతలి బాజు నుంచి వొచ్చిన పటేండ్లు, ఎలమోండ్లు ఎవరాల కెకరాలు కొన్నరు- తోటలు పెట్టింద్రు-గాదెలు నింపింద్రు. దాబాలు కట్టింద్రు.

తన బతుకు మాత్తరం ఎక్కడేసిన గొంగడి అక్కడ్నే.

పుట్టించిన బెమ్మదేవునికి కూడా అర్థం కాని రాస్యం. భూ మండలాన్ని ఏలుమీద తిప్పే గొప్ప గొప్పోల్లకు అర్థం కాదు. కాని తనకు అర్థమైనట్లే అయితది. అంతల్ల కానట్లే ఉంటది. అంతా రాస్యం.. రాస్యం.... సోములు గులుగుతుంటే 'అయ్యా అయ్యా' అని మోకాలు మీద శెయ్యేసి వూపిండు.

సోములు తేరుకొని సుట్ట ముట్టించిండు.

'అయ్యా పొద్దు కడుపుల పడుతుంది -పైటేల్ల కూడా తినలేదంట- లే లేసి ఇంత సంకటి తిను' ఇస్తారి తండ్రిని బలిమిగ చెయ్యి పట్టుకొని లేపి గుడ్సెలకు తీస్కపోయిండు.

అంత సంకటి మింగి కాల్ల సోములు కుక్కి మంచమేసుకొని పండుకుండు. కపర కపర శీకటి పడతుంటే గూడెం మన్సులు కూల్లకు పోయినోల్లు జీతాలున్నోలు ఒక్కొక్కలే వొస్తుంద్రు-అందరి మొకాల్లో అలసట- జలగనుంచి తప్పించుకొస్తున్న పీనిగలోలి గుంద్రు.

తన కొడుకు ఇస్తారి కూడ అదేజీతం శెయ్యాల్నా? ఆదు ఒక్కసారి జీతం కుదిరితే - మల్ల బెయిట పడటమంటే - అదయ్యేపనేనా?

తను యిన్నేండ్లు వొల్లు హూనం చేసుకుండు - యెట్టిశాకిరి సట్టమని సర్కారోడు తెచ్చిండు. తనను యెట్టియిడిసిందా? ఒక ఆసామి కాకపోతే యింకో ఆసామి. ఒకే మనిసి కాడ కాకుంటే పదిమంది

కాడ-అంతే గని యెట్టి పని యాడ పోయింది?

తన బతుకు యెట్లనో అయిపోయింది. తుమ్ము కుంటనో దగ్గుకుంటనో తనే జీతముండాలి. తన కొడుకు మాత్రం సదూకోవాలె. జీతం చేసుకుంట తను సచ్చినా సరే - తన కొడకు మాత్తరం జీత ముండొద్దు జీతముండొద్దు.........

'అయా ఏందే అట్ల కలవరిస్తవ్?' ఇస్తారి బెయిటి నుంచి వొచ్చుకుంట అన్నడు.

సోములు గమ్మున ఉండిపోయేసరికి,

'అయా ! సర్కారోడు కూడా మంచి పనులు చేస్తడే' అన్నడు.

కాల్ల సోములు చెంద్రకోలతో కొట్టినట్లుగా వులిక్కిపడి 'గాడిద కొడకా యిందుకేనా నిన్ను సది వించేది' అని కర్రందుకోబోయిండు.

ఇస్తారి మొకమంతా పేంచుకొని 'అయా ఇపుడే వొడ్లోలింట్ల టీవీల సూసిన - ముక్కెమంత్రి యాడప్పు లు అన్నే నిల్సిపోవాలె - వోల్లన్న అడిగితే బొక్కల తోస్తం అన్నడయా' అని చెప్పిండు.

'సర్కారోని మాటంటె-కోడి ముక్కు నేలకు రాసి నట్టే. ఏనుగు పిత్తినట్లే గని గమ్మునుండు నా కొడకా' అని కసిరిచ్చిండు.

ఇస్తారి తండ్రి దగ్గరికి పోయి 'అయా ఒకసారి ఆలో చించు. రైతుల కాని, కూలోల్ల కాని బేంకోల్ల కాని సావుకార్లు కాని అప్పులడగొద్దు అని కరాకండిగా చెప్పిండే' అని చెప్పి సంకటి తింటానికి గుడ్సెలకు పోయిండు.

- - - - - - - - - - -

తెల్లారి పొద్దున్నే పండ్ల పుల్లలతోని పెద్దమన్సులంతా బడికాడ జమయ్యిండ్రు.

రాజారావుమంచంమీద అగ్గి సూపులతో కూసుండు. సోములు దొంతుగాళ్ళ కూసొని నేలగీతలు గీస్తుండు.

'యెట్లమరి? ఏం జెప్పదల్సు కున్నవ్? అని వొడ్ల సత్తయ్య కాల్ల సోములు కల్ల సూసిండు.

రాజారావు పెదవుల మీదికి నవ్వొస్తుంది.

కాల్ల సోములు, 'పత్రం తిరగరాయిరి. నేనే మల్లోయేడాది జీతం జేస్త' అన్నడు వొస్తున్న దగ్గును ఆపుకుంట.

అమ్మ లంజాకొడకా నీ కొడుకును మాత్రం జీతముంచనంటవ్ అనుకొని ' సొంతం మెత్తబడి వుండు. ఆ రోగిస్టోని తోని నేనేడ చేయించుకుంట గని ఆని శిన్న కొడుకును ఉంచమను జీతం మాట్లాడ్త' అన్నడు రాజారావు కొర్రమట్టోలిగున్న ఇస్తారి దిక్కుసూసుకుంట.

కాల్ల సోములు శివుక్కున సూసి' నేను సచ్చినా నా సిన్న కొడుకును జీతముంచను. నేనే సచ్చిందాంక చేస్త' అన్నడు.

'సావుదలకొచ్చినోనివి నీ తోటి జీతం చేయించు కోలేను గని నాదేందో నాకు యిచ్చేయ్. అన్నడు రాజారావు.

కాల్లసోములు గుండెల్ల దడబుట్టింది. యాన్నుం చి తెచ్చిస్తడు? యాన్నో వోకాడ తను జీతముండా ల్సిందే. ఈ ఆసామి వుంచుకోడు. ఇంత రబసయి నంక యింక ఏ ఆసామీ వుంచుకోడు- ఇస్తారి గాన్ని తనుంచడు.

'ఇంక ఆలోచనేంది? లెక్క సూసేవుంది. ఇగో వొడ్లసత్తయా యిది సరిపోయిందేమో సూడు' కాయితం అందించిండు రాజా రావు.

'పదమూడు వేల ఎనిమి దొందలు దర్మవొడ్డీ లెక్కకడితే' అన్నడు వొడ్లాయన.

'ఏంది సంగతి? ఏదోవోటి కానీ' అన్నరు పెద్దమన్సులు వోల తరువాత వోలు.

'యాడదెచ్చికడ్తు?' అని తలగోక్కుండు కాల్ల సోములు.

'అన్నం తినే మాటలే మాట్లాడుతున్నావా? ఆయంకల్ల పెండతినే మాటలు మాట్లాడ్తున్న వా? వో అయ్యకు అమ్మకు పుట్టిన నా కొడకు మాట్లాడే

**ఎ.కె. రామానుజన్**

చికాగోలో భాషా శాస్త్రాల బోధకుడుగా ఉంటూ, భారతీయ సమాజ స్వరూపాన్ని సాంప్రదాయ రూపాన్ని తన 3 పుస్తకాలలో ది స్ట్రైడర్స్ (1966), రిలేషన్స్ (1977), సెలెక్టెడ్ పోయెమ్స్ (1976) లో ఆవిష్కరించాడు. భారతీయ విశ్వరూపాన్ని అనేక విధాలుగా సేకరించి అధ్యయనంచేసి అక్షరాలుగా మార్చిన ఘనత ఎ.కె.రామానుజన్‌కే చెందుతుంది.

మాటేనా యిది?' రాజారావు గయ్‌న లేసిండు.

అందరు తలావో మాట అందుకుండ్రు 'అప్పన్నం క యియ్యాలకదా! అది ధర్మం కదా!' అన్నరు గొడవ నంతా యింటున్న ఇస్తారి. తండ్రి పక్కకొచ్చి నిలబడి 'సర్కారోడు అప్పడిగితే లోపలేస్తన్నడు టీవీల సూసిండ్రా? శెప్పయా శెప్పవేంది? రాత్రి నీతోని అంటి గదా!' అని తండ్రిని భుజం పట్టుకొని వూపిండు.

రాజారావు దోతీ సదురుకొని కూసుండు.

లంజకొడుకు జానెడంత లేడు. సర్కారోని మాటలు మాట్లాడుతుండు. ఇట్లాంటి నా కొడుకులే కొంపలుకూల్సుతరు అనుకుండు. గొంతు తగ్గించి 'ఇగో సోములూ ధర్మం, న్యాయం అనేది వోటుంది. ఇంతకాలం మంచి పేరుతో బతికినవ్' అన్నడు. తెలివి మీరిన ముండాకొడుకులు బెయిటపెడితే.... సర్కారోడు ఆని ప్రతాపం సూపించటానికి గోసిల కొర్రు పెడ్తడు అనుకుండు.

'అయా మనం అప్పియ్యాల్సినపన్లే. ఉన్ననాడు యిస్తం-ఆ మాట శెప్పయా' ఇస్తారి తండ్రిని పట్టుకొని చెపుతుండు.

తను వొంట్లె సత్తువున్నంత కాలం జీతం జేసిండు. ఇపుడు సత్తువలేకున్నా జీతం చేస్త అంటుండు. కాని ఆల్లసూపు తన సిన కొడుకు మీదుంది. ఆని బతుకు బుగ్గి కావటానికి ఈల్లేదు-ఇంక నాయ దర్మాలా? తను యింత కాలం ఎంత సెమటవొడిసిండు? కడుపుకెంత తిన్నడు? ఆ దేవునికి తెల్వదా? ఆడు దర్మాత్ముడే అయితే తన కస్టం తన కియ్యాల గదా! యిచ్చిండా? మరి తన కస్టమంత ఏమయి నట్టు?

దరమం, నాయం-మంచితనం-ఏమన్నగాని తన కొడుకు మాత్రం జీతం చేయటానికి ఈల్లేదు. ఇంత కాలం కాల్ల సోములు కస్టబోతు, దర్మాత్ముడు అనిపిచ్చుకొని మిగిలిచ్చుకుంది లేదు-ఇప్పుడు పాబంది తప్పిన లంజకొడుకు-నీతి లేని ముండా కొడుకు అని తిట్టించుకున్నా పోయేది లేదు.- తన సిన్న కొడుకు మాత్రం సదూకోవాలె....సదూకోవాలె..

'ఏందీ సోములూ ఏదో వొడిపిచ్చుకో నలుగుర్ని కూడగొట్టి నీ అంతట నువ్వే గీతలు గీస్తే ఎట్ల? వొడ్ల సత్తయ్య నలుగుర్ని సూసుకుంట అన్నడు.

కాల్ల సోములు దించిన తల ఎత్తుకుంట ఉండి పోతె,

'ఇచ్చెదా యియ్యందా? యిచ్చే దుంటే యియ్యమ్రని, లేదంటే యిగో కాయితం నలుగురి ముందల చించిపడేయమండ్రి' కాయితం వొడ్ల సత్తయ్య శేతుల పెట్టిండు రాజారావు.

వొడ్లాయిన లేసి 'యిన్నవ్‌గా? నీకాడ ఎట్లాగు తూటు పైసలేదు. నువ్వు బాకీ చెల్లగట్టాలనుకుంటె నీ సిన్న కొడుకును జీతం కుదిరించు - లేదంటే చించేయి- నీకేది ధర్మమనిపిస్తే అదే చెయ్? కాయితం కాల్ల సోములు చేతుల పెట్టిండు.

ఇస్తారి తండ్రి మొకం దిక్కు, చేతుల కాయితం దిక్కు మార్చి మార్చి చూస్తుండు.

ఇంగ కొడుకు దొర్కిపోయిండు. అన్నం తినే నోటి తోటి లేదని చెప్పలేదు. సచ్చినట్లు కొడుకును జీతం ఉంచాల్సిందే అనుకున్న రాజారావు ముసి ముసిగా నవ్విండు.

సోములు లేసి 'నాయం నాయమే ధర్మం ధర్మమే' అన్నడు. వానికే చేతులతో కాయితాన్ని తేరిపార చూసి మల్సి కొడుకు చేతుల పెట్టిండు.

'కాయితం చించలేను. అప్పుశెల్లగట్టలేను. నా శిన్నకొడుకును జీతముంచలేను. అందుకే నా కొడుక్కు కాయితమిచ్చిన. ఆడు బాగుపడ్డనాడు అప్పు శెల్లగడ్తడు. అప్పటి దాంక కాయితం చించిన అనే


## రచయితలకు ఆహ్వానం

బాలతేజం తెలుగు బాలల మాస పత్రిక కు చక్కటికథలు (ఒకటి, రెండు పేజీలు) జానపద సీరియల్స్ రచయితల నుండి ఆహ్వానిస్తున్నాం. రచనలను ఈ క్రింది అడ్రస్‌కు పంపగలరు.

ఎడిటర్

**బాలతేజం** బాలల సచిత్ర మాసపత్రిక

33-5-10,మైసూర్‌కేఫ్ ఎదురుసందు

సీతారాంపురం,విజయవాడ-520 002.

సెల్ : 94407 41870.